


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 - పేజీలు 8




# స్త్రీ శక్తి సూపర్..!

- యరపతినేని పిలుపుతో విజయోత్సవ సభకు పోటెత్తిన మహిళామణులు
- పసుపు దండుగా వేలాదిమంది మహిళల భారీ ర్యాలీ
- ఎటు చూసినా టీడీపీ జెండాలే.. ఎక్కడ చూసినా ఆదిపరా శక్తులే
- ముఖ్య అతిథులుగా విచ్చేసిన హోం మినిస్టర్, మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు, తదితరులు





**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :**

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల లో టిడిపి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నిర్వహించిన స్త్రీ శక్తి విజయోత్సవ సభకు మహిళామణులు పోటెత్తారు.. పెద్దఎత్తున మహిళలతో "స్త్రీ శక్తి సభ" కిక్కిరిసిపోయింది.. మంచికల్లు శీనన్న పిలుపుతో జానపాడు రోడ్డు సభ స్త్రీ శక్తులతో జనచంద్రమైంది.. జనమే జనం.. ఇసుకేస్తే రాలనంత మహిళలు.. జై బాబు.. జై జై బాబు.. జై యరపతినేని.. జై జై యరపతినేని అంటూ సభా ప్రాంగణం నినాదాలతో హోరెత్తిపోయింది.. ఎటు చూసినా టీడీపీ జెండాలే.. ఎక్కడ చూసినా ఆదిపరా శక్తులే.. సోమవారం లైమ్ సిటీ పసుపు దండుతో నిండిపోయింది.. యరపతినేని ప్రసంగం సాగినంత సేపు మహిళల కేకలు.. అరుపులతో హోరెత్తించారు.. సభా ముఖ్య అతిథులు నాటి ఆత్మ గౌరవ యాత్ర నుండి నేటి స్త్రీ శక్తి విజయోత్సవ సభ వరకు యరపతినేని శ్రీనివాసరావు టిడిపి కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వెన్నంటూ నిలబడిన తీరును మహిళలకు వివరించారు. అలాగే నియోజకవర్గంలో 10 వేల మందికి శ్రీ మంతాలు చేసిన ఘనతపై **మిగతా 3వ పేజీలో**







# పచ్చళ్ల హబ్‌గా గుంటూరుకు శ్రీకారం

## మూడు చోట్ల యూనిట్లు - యూనిట్లకు సబ్సిడీ కూడా మంజూరు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఒక జిల్లా - ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా ను పచ్చళ్ల హబ్‌గా మారనుంది. ఇందుకు సంబంధించి మూడు చోట్ల యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఆలోచన జిల్లాలో కార్యరూపం దాల్చేందుకు అనుమతులు లభించేలా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కృషి చేశారు. డీఆర్‌డీఏ - వెలుగు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ప్రాజెక్టు నివేదికలు కలెక్టర్ ఎస్. నాగలక్ష్మికి సమర్పించారు. ఆమె తహసీల్దార్లతో మాట్లాడి అవసరమైన స్థలాలు కేటాయించారు. పచ్చళ్ల హబ్‌లలో ఏమేం ఉంటాయంటే ఒక జిల్లా - ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహించిన హబ్?వివిధ పచ్చళ్లు, ఊరగాయల ప్రాసెసింగ్ యూనిట్లు ఉండనున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.. కారం, పసుపు, చిరుధాన్యాల పొడులు, ఇతర ఉత్పత్తులు కూడా ఈ యూనిట్లలో లభ్యమవనున్నట్లు వివరిస్తున్నారు. ఆహార శుద్ధి విభాగం కింద మసాలాలు, స్నాక్స్, పండ్లు, కూరగాయలు, బేకరీ ఉత్పత్తులు, రెడీ-టు-కుక్ పదార్థాలు, ధాన్యాలు, పప్పులు, గానుగ నూనెలు, పుట్టగొడుగులు, తేనె పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు, ప్యాకేజ్డ్ మాంసం, ఎండు చేపలు, చేప నూనెలు అక్కడ లభించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

**జిల్లా వ్యాప్తంగా ఈ ప్రాంతాల్లో యూనిట్లకు ఓకే చేశారు**

తాడికొండ మండలం మోతడకలో పచ్చళ్ల హబ్ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీనిపై కేంద్ర బృందం ఇక్కడ పర్యటించి సానుకూలంగా స్పందించింది. జిల్లా యంత్రాంగం రెండెకరాలు సమకూర్చింది.తెనాలి మండలం కొలకలూరులో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీస్ (ఎఫ్ఎఫ్‌సీ) ఆక్వా కల్చర్ యూనిట్‌కు ఎకరం కేటాయించారు.ప్రత్తిపాడు మండలం కొర్నెపాడులో ఎస్‌హెచ్‌జీ ఉత్పత్తుల తయారీ, విక్రయాలకు రెండెకరాలు కేటాయించారు.జిల్లాలో మిర్చిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేలమంది ఆధారపడి జీవిస్తున్నారు. ఎండుమిర్చి తొడేలు తీసే మహిళలకు పచ్చళ్ల తయారీపై అధికారులు శిక్షణ ఇస్తారు.పసుపు, చిరుధాన్యాలు, వరి, మొక్కజొన్న, మినుములను సేంద్రియ విధానంలో పండించి వాటి ఉత్పత్తులను విక్రయించేలా చూస్తారు. డెయిరీ, తేనె యూనిట్ల నిర్వహణపై మండలానికి 50 మంది చొప్పున మహిళలకు శిక్షణ ఇస్తారు.

**రూ.16.92 కోట్ల రుణాలకు ప్రతిపాదనలు చేశారు**

:ప్రస్తుతం పచ్చళ్లు, ఇతర అనుబంధరంగాల యూనిట్లను 979 మంది నిర్వహిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. వీరికి ప్రధానమంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద రూ.16.92 కోట్ల రుణాలిచ్చేందుకు ప్రతిపాదించారు. యూనిట్ విలువలో ఎవరి వాటా ఎంతో కూడా వెల్లడించారు. లబ్ధిదారులు 10%, బ్యాంకు 90%, రాయితీ 35%, మహిళలకు రాయితీ 45% యూనిట్ కాస్ట్‌లో ఉంటుందని చెప్పారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 8వ వార్డుకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో నూతనంగా 108 వాహనం ప్రారంభం




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సోమవారం గుంటూరు రోడ్డులోని టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద నూతన 108 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు మొత్తం ఎనిమిది అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ (ఏ ఎల్ ఎస్ ) 108 వాహనాలు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని 28 మండలాలకు ముప్పై 108 వాహనాలు సేవలందిస్తున్నాయని, వీటిలో 8 అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ (ఏ ఎల్ ఎస్), 21 బేసిక్ లైఫ్ సపోర్ట్ (బిఎల్ఎస్), మరియు నవజాత శిశువుల కోసం ఒక నీమో లేటర్ 108 వాహనం ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ వాహనాల కోసం 67 మంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) సిబ్బంది, 68 మంది డ్రైవర్లు (పైలట్లు) సేవలందిస్తున్నారని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన 108 వాహనంతో పాటు, మంజూరైన మిగిలిన ఏడు ఏ ఎల్ ఎస్ వాహనాలు వారం రోజుల్లో జిల్లాకు చేరుకుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, 108 జిల్లా మేనేజర్ నాగదీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ సరఫరా జరుగుతుందని దీనిని ప్రతి కార్డు హోల్డర్ సద్వినియోగం చేసుకోవాలని కాకుమాను తహసీల్దార్ బి వెంకట స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం కాకుమాను షేక్ ఇర్షాద్ బేగం రేషన్ షాపు వద్ద లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఎఫ్ పి ఎస్ కు గ్రామ సిబ్బంది ద్వారా వేలి ముద్రలు తీసుకొని లబ్ధిదారులు కు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు, వికలాంగుల కు సచిలయాల సిబ్బంది ఇంటికి వెళ్లి కార్డులు అందజేసి వారి వద్ద నుండి యాకనలెడ్జిమెంట్ తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు మామిళ్ళపల్లి రాంగోపాల్, నల్లమోతు పూర్ణచంద్రరావు, యడ్లపాటి శ్రీధర్, కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మూడు దశాబ్దాల కాలంలో సియంగా చంద్రబాబు తెచ్చిన 30 పథకాలు

**– గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు**



**నేటి దినపత్రిక సూర్య, పల్నాడు/ గుంటూరు ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారి సెప్టెంబర్ 1వ తేదీన 1995లో ఇదే రోజున సిఎంగా బాధ్యతలు చేపట్టారని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ మూడు దశాబ్దాల కాలంలో 4 సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు, సంస్కరణలతో రాష్ట్ర ప్రజలు, మహిళలు ఎన్నో సంక్షేమ పథకాలను అందుకుంటున్నారని చెప్పారు. దేశంలోనే సంచలనం.. ప్రజల వద్దకు పాలన తీసుకు వచ్చిన వారిలో మొదటి సీఎంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉంటారని కొనియాడారు. ముందెన్నడూ చూడని ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి కార్యక్రమంతో ఎన్నో పల్లెలు, పట్టణాల్లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పాటు, బాలికా విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. మహిళలకు దీపం పథకం ఏర్పాటు చేశారని, కుల వృత్తులకు గౌరవం కల్పించారని, బిసిలకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం కమిషన్ సూచనల అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు అందిస్తూ, తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు చేశారని చెప్పారు. విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన, ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు, పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ గ్రామగ్రామాన రోడ్ల నిర్మాణం, ఐటీకి ప్రాధాన్యత కల్పించడం జరిగిందని వివరించారు. హైటెక్ సిటీ నిర్మాణం, పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీల ఏర్పాటు, విజన్ 2020తో పాలనకు కొత్త రూపు, విద్యా రంగంలో మార్పులు – 1.80 లక్షల టీచర్ల నియామకం, నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారని అన్నారు. స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, దేవాలయాల పరిరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం చేశారన్నారు. డిజిటల్ కరెన్సీ కమిటీకి, స్వచ్ఛ భారత్ కమిటీకి నేతృత్వం వహించారని, పేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు, రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీతో అన్నదాతకు అండ, రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. నదుల అనుసంధానంలో చేయడంలో గట్టి కృషి చేసి విజయం సాధించారని, అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని చెప్పారు. రియల్ టైం గవర్నెన్స్ – పారదర్శక పాలనను అందించారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం చేపట్టి ఆంధ్రులు గర్వపడే విధంగా అమరావతి నిర్మాణం చేశారని చెప్పుకొచ్చారు. పేదరికం నిర్మూలించడం కోసం P4 తో రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించారని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా నిరుపేదలకు ఆర్థిక భరోసా

**– ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు, దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పెన్షన్లను పంపిణీ చేశారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సోమవారం సత్తెనపల్లి పట్టణం, 20వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి కన్నా పెన్షన్లను పంపిణీ చేశారు.

**తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారు**

1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మ విశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా నిలిచారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. దార్శనికుడు, అలుపెరుగని



శ్రామికుడు, విజినరీ లీడర్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. తెలుగు నేల గర్వించే నాయకుడు.. తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు.. దేశం స్మరించే దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు. నారా చంద్రబాబు నాయుడు తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టు



కున్న విజనరీ నేతకు అభినందనలు తెలియజేశారు.

**పలు అభివృద్ధి కార్యక్రమలను ప్రారంభించిన కన్నా...**

సత్తెనపల్లి పట్టణం, 15వ వార్డు సుద్ద బావి వద్ద 35లక్షల రూపాయిలతో నూతనంగా నిర్మించిన పురపాలక సంఘ వాహనములు నిలిపే షెడ్, 13వ వార్డులో 15 లక్షల 50 వేల రూపాయలతో శ్రీ పొట్టి శ్రీరాములు పార్కునందు గల భవనం మొదటి అంతస్తును సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ

**– రాష్ట్ర వ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ – తెనాలిలో 35,563 మంది లబ్ధిదారులకు రూ. 14.99 కోట్లు పంపిణీ – మంత్రి మనోహర్ పెన్షన్ల పంపిణీ కోసం రూ. 2,746.52 కోట్లు విడుదల**

**తెనాలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్టీర్ భరోసా పెన్షన్ పథకం కింద ప్రతినెల ఒకటవ తేదీన 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసేందుకు రూ. 2,746.52 కోట్లు అందజేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంసంగం జాగర్లమూడి గ్రామంలోని పలు కాలనీలలోతో పాటు తెనాలి పట్టణంలోని సుల్తానాబాద్ పలు కాలనీలలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి పెన్షన్లను మంత్రి నాదెండ్ల మనోహర్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో 35,563 మంది లబ్ధిదారులకు రూ. 14.99 కోట్ల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందజేస్తున్నామన్నారు. సాధారణ పెన్షన్ ను రూ. 2 వేల నుంచి రూ. 4 వేలకు, దివ్యాంగులకు రూ. 6 వేలు, 10 వేలు, 15 వేలు పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు వంటి నిరుపేద, నిస్సహాయ వర్గాల కష్టాలను తొలగించడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని మంత్రి తెలియజేశారు. అర్హతలు ఉన్న లబ్ధిదారులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు, నూతనంగా వితంతు పెన్షన్లు కూడా నమోదు చేసుకున్న వారికి త్వరలో అందజేస్తామన్నారు. అదేవిధంగా జాగర్లమూడి లో సదరన్ క్యాంపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత చరిత్ర, ఈ ప్రాంత అభివృద్ధి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకుందామన్నారు. ఈ ప్రాంతంలో పాఠశాల అభివృద్ధికి, పంచాయతీ భవనం నిర్మాణానికి, రహదారుల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకొని అర్హులు నమోదు చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి నెల రేషన్ పంపిణీ, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, వికలాంగులకు ప్రతినెల ఐదు రోజుల ముందు వారి ఇంటి వద్దకే రేషన్ అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇంటి వద్దకే అందజేస్తారన్నారు. ప్రణాళిక బద్ధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దామన్నారు. ఈ నెలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని సైడ్ కాలువలు అధునీకరణ, రక్షిత మంచినీటి ఏర్పాటు చేస్తామన్నారు. నూతన రహదారి వెంబడి కూడా సైడ్ కాల్వ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతం నిమ్మ రైతులకు ప్రసిద్ధి అని వారికి అండగా నిలబెడతామని హామీ ఇచ్చారు.

# దేశంలోనే నిరుద్యోగంలో ఏపీకి మూడో స్థానం

- కూటమి ప్రభుత్వానికిది సిగ్గు చేటు!
- వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** దేశంలోనే అత్యధిక నిరుద్యోగులు గల రాష్ట్రాల జాబితాలో మన రాష్ట్రం మూడో చోటు ఆక్రమించడం సిగ్గు చేటని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో నిరుద్యోగితా శాతం 14.6 శాతం ఉంటే... మన రాష్ట్రంలో అది 21 శాతంగా నమోదవడం కూటమి ప్రభుత్వ విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన నిందించారు. సోమవారం పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, కూటమి పాలనపై, ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిపై నిప్పులు చెరిగారు. బాబొస్తే జాబొస్తుందనీ.. 20లక్షల ఉద్యోగాలతో రాష్ట్రంలో నిరుద్యోగం నిర్మూలిస్తామనీ.. ఒకవేళ ఉద్యోగం కల్పించలేని పక్షంలో నెలనెలా మూడు వేల రూపాయల భృతి చెల్లిస్తామనీ.. మాయమాటలు చెప్పి చంద్రబాబు గద్దెనెక్కారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది పాలన పూర్తయినా ఎక్కడా ఒక్క ఉద్యోగం కూడా కల్పించిన పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. కొత్త ఉద్యోగాల మాట దేవుడెరుగు కానీ.. ఉన్న ఉద్యోగాలనే చంద్రబాబు ఊడగొడుతూ నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారని పానుగంటి విమర్శించారు. వైయస్ జగన్ గారు తన హయాంలో సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా రాష్ట్రంలో కొత్తగా నాలుగు లక్షల మందికి ఉద్యోగం కల్పించిన వాస్తవాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతే కాక స్కిల్



డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్, ఆప్‌కాస్ తదితర సంస్థల సాయంతో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలలో పేదరికపు చిమ్మ చీకట్లు పారద్రోలి ప్రగతి కాంతులు నింపారని ఆయన వివరించారు. అయితే చంద్రబాబు తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయడం, ఏపీ ఫైబర్ నెట్ మూసివేయడం, స్కిల్ డెవలప్‌మెంట్, ఆప్‌కాస్ తదితర సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా లక్షలాది మంది ఉద్యోగాలు ఊడబీకి వారి కుటుంబాలను బజారు పాల్జేశారని ఆరోపించారు. ఫలితంగానే మన రాష్ట్రం నిరుద్యోగం విషయంలో దేశంలోనే మూడో స్థానానికి ఎగబాకిందని పానుగంటి చైతన్య ధ్వజమెత్తారు. ఇదేదో తాము చెబుతున్న మాట కాదనీ.. స్వయంగా లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక వెల్లడించిన నగ్న సత్యమనీ.. ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 29 సంవత్సరాల లోపు యువతీ యువకులలో నిరుద్యోగిత 21శాతంగా ఉన్నట్లు సదరు నివేదిక వెల్లడించిందని ఆయన వివరించారు. వాస్తవం ఇలా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంటే.. మాటల్లో తప్ప చేతల్లో విజనరీ లేని వెటరన్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు రెడ్ బుక్ రాజ్యాంగ సృష్టికర్త లోకేష్, ప్రశ్నించడం కోసమే పుట్టానని చెప్పుకోవడమే తప్ప అసలు ప్రశ్నించడమే మానేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రం – తాము విశేష ప్రతిభా పాటవాల కారణంగా రాష్ట్రంలో అనేక కొత్త కంపెనీలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయనీ.. అందరికీ ఉద్యోగాలు కల్పించామనీ.. గొప్పలు చెప్పుకొంటూ గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్నారని హేళన చేశారు. ఇది ఖచ్చితంగా యువతను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఇప్పటికైనా కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి యువతకు నిజాయితీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. లేని పక్షంలో యువత ఆగ్రహ జ్వాలల్లో కూటమి ప్రభుత్వానికి భవిత లేకుండా పోతుందని పానుగంటి చైతన్య హెచ్చరించారు.

## స్త్రీ శక్తి సూపర్

(మొదటి పేజీ తరువాయి)

యరపతినేనిని అతిథులు ప్రశంసించారు. సూపర్ సిక్స్ హామీలు అమలైన వేళ మహిళామణులు స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం పురవీధుల్లో ధన్యవాద ర్యాలీ నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణ టిడిపి కార్యాలయం నుండి మొదలైన ఈ ర్యాలీ జానపాడు రోడ్డు వరకు సాగింది. దారి పొడవునా మహిళల నినాదాలతో హోరెత్తించారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్టంటూ ప్రభుత్వానికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ జెండాలతో ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సక్సెస్ సభలో స్వర్గీయ ఎన్టిఆర్ విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిడుగురాళ్ళ లో జరిగిన ఈ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమైంది.

**గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ..**

రాష్ట్రంలో కెల్లా గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు షష్టిపూర్తి, మహిళలకు 10 వేలకు పైగా సామూహిక శ్రీమంతాలు చేశారని విన్నానని చెప్పారు. అలాగే నారా లోకేష్ నిర్వహించిన యువగలం పాదయాత్ర కూడా యరపతినేని అండగా నిలబడ్డారు. నాడు చంద్రబాబు హయాంలో నిర్వహించిన ఆత్మగౌరవ యాత్ర మొదలుకొని నేడు పిడుగురాళ్ల లో నిర్వహించిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ కు భారీగా తరలివచ్చిన మహిళలే కారణమన్నారు. అధికారం ఉన్న లేకపోయినా పార్టీ కార్యకర్తలకు తోడుగా ఉండే నైజం యరపతినేని దని కొనియాడారు.

**ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ..**

నా 35 ఏళ్ల రాజకీయ జీవితంలో సెప్టెంబర్ 1 ఒక మరపురాని రోజన్నారు. హైటెక్ సిటీ, సైబర్ సిటీ, అమరావతి రూపకర్త చంద్రబాబే అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు అత్యంత గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే 3 గ్యాస్ సిలిండర్లకు అదనంగా, నేను ఇస్తానన్న గ్యాస్ సిలిండర్‌ను పిడుగురాళ్ళ పట్టణంలో సంక్రాంతికి అందిస్తానని చెప్పారు. ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ లాంటి మూడు తరాల నాయకులతో కలిసి పని చేసే అవకాశం లభించడం నా అదృష్టం అని యరపతినేని వెల్లడించారు.

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ..**

సంక్షేమ పథకాలను అమలు చేయడం అన్ని ప్రభుత్వాలు చేసే పనేనని, కానీ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చినా, ఖజానాఖాళీ చేసి వెళ్లినా, ఏ మాత్రం తడబడకుండా పథకాల అమలు విషయంలో తన చిత్తశుద్ధిని కూటమి ప్రభుత్వం నిరూపించుకుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలను పట్టాలెక్కించిందన్నారు. అధికారంలోకి వచ్చి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని రకాల పెన్షన్లను పెంచడమే కాకుండా బకాయిలు కూడా చెల్లించి మంచి మనసు చాటుకున్నారన్నారు. ఏడాదికి రూ.33 వేల కోట్లు పెన్షన్ల కోసమే ఖర్చు చేయడం ఈ ప్రభుత్వం ఘనత అనె చెప్పుకోవాలన్నారు. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలుంటే అందరికీ పథకాన్ని వర్తింపజేయడం మరో సాహసం అన్నారు. ప్రతీ పిల్లవాడికి రూ.15 వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం కూటమి అన్నారు. అన్నదాత సుఖీభవ ధార రైతులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.20 వేలకు పెంచిందని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు.

**హోం మంత్రి అనిత మాట్లాడుతూ..**

నారా లోకేష్ యువగలం ఇదే పల్నాడు గడ్డపై ప్రారంభించారని మూడు తరాల నాయకులతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పని చేశారన్నారు. ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. స్త్రీని ఒక ఆట బొమ్మగా చూడకూడదని ఉచిత బస్సుకి స్త్రీ శక్తి అని పేరు పెట్టారని చెప్పుకొచ్చారు. మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు తీసుకుని వచ్చారని.. వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అంటే గుర్తొచ్చే మాటలు ఇసుక, లిక్కర్ మాఫియా, బాబాయి గొడ్డలి పోటు అని దుయ్య బట్టారు. మహిళలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని అసెంబ్లీలో ఎన్టీఆర్ కూతురుని అవమానించారని తెలిపారు. నాటి నుండే జగన్మోహన్ రెడ్డి పతనం స్టార్ట్ అయ్యిందని జోస్యం చెప్పారురాజకీయంగా మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు నాయుడును 53 రోజులు జైల్లో పెట్టి ఇబ్బందులు పెట్టారని 2024 ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. మహిళలు పెట్టిన బుద్ధికి ఇప్పుడు జగన్ కు ప్రతిపక్షం కోసం అడుక్కుంటున్నాడని, పులివెందుల ప్రజలు ప్రజాస్వామ్యం అంటే ఏంటో మొన్న ఎన్నికల్లో చూశారని చెప్పారు. గంజాయి వైసీపీ ప్రభుత్వంలో స్కూల్ బ్యాగుల వరకు వెళ్ళిందని కూటమి ప్రభుత్వంలో ఈగల్ టీమ్ ద్వారా గంజాయి పండించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అనిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, గురజాల నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖర్ రెడ్డి, యువ నాయకులు యరపతినేని నిఖిల్ , మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అంతర్ జిల్లాల దోపిడీ దొంగలు అరెస్ట్

### రూ.13 లక్షల విలువైన బంగారం స్వాధీనం



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధి అత్తోట గ్రామంలో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలిపై గత నెలలో మధ్యాహ్న సమయంలో దాడి చేసి, ఆమె ఒంటిపై ఉన్న సుమారు రూ.13 లక్షల విలువైన 160 గ్రాముల బంగారం దోపిడీ చేసి నిందితులు పరారైనారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, కేవలం 5 రోజుల్లోనే దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితులను కొల్లిపర పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల ఆచూకీ తెలుసుకోవడంలో సీసీటీవీ కెమెరాలు కీలకంగా మారాయి. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో వృద్ధురాలిపై దాడి చేసి, బంగారం దోచుకెళ్లిన దోపిడీ దొంగల అరెస్ట్ వివరాలను ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తోట గ్రామంలో గత నెల 26న ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలు బొల్లిముంత బుల్లెమ్మ నిద్రిస్తుండగా, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేసి, ఆమె ఒంటిపై ఉన్న సుమారు 13 లక్షల బంగారు ఆభరణాలు దోచుకెళ్లారని ఆమె కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసినారు. తదుపరి కేసు తీవ్రతను బట్టి తెనాలి రూరల్ సీఐ ఉమేష్ కేసు దర్యాప్తు చేపట్టి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ఆ సీసీ టీవీ కెమెరాలలో రికార్డు అయిన ఫుటేజీలో ఒక బైకుపై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. పిడుగురాళ్ల టౌన్, పల్నాడు జిల్లా కు చెందిన కుంచపు దుర్గాప్రసాద్, గుంటూరు శివారు నల్లపాడులో నివాసం ఉంటున్న కొత్తపల్లి.ఎలీశా ఈ దురాగతానికి పాల్పడ్డారు. ఈ ఇద్దరు వ్యక్తుల కలిసి రాత్రిపూట కట్టేసి ఉన్న 1) గేదెలను, 2) గొర్రెలు / పొట్టేలు ను, 3) పార్క్ చేసి ఉన్న బైక్ లను, 4) ఇంటి తలుపులు పగులకొట్టి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగిలించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుని చెడు వ్యసనాలకు ఖర్చు పెడుతూ ఉంటారని విచారణలో తెలిసింది. వీరితో పాటు బంగారు ఆభరణాలు దాచిపెట్టడం, వాటిలో సగభాగం విక్రయించడంలో పాత్ర పోషించిన మొదటి నిందితుడు కుంచెపు. దుర్గా ప్రసాద్ భార్య మున్నంగి.ప్రియాంకను కూడా అరెస్ట్ చేయడం జరిగింది. చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే ఈ దొంగలపై 21 పైగా కేసులు నమోదైనాయి. అవి గుంటూరు జిల్లాలోని అరండల్ పేట, కొత్తపేట నగరం పాలెం పోలీస్ స్టేషన్లలో, పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, మాచర్ల, వెల్దుర్తి, మాచవరం, కారంపూడి, బెల్లంకొండ, అమరావతి, రాజుపాలెం, రెంటచింతల పోలీస్ స్టేషన్లలో అదే విధంగా భీమడోలు, తణుకు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును తెనాలి డి.ఎస్.పి జనార్ధన్ రావు పర్యవేక్షణలో తెనాలి రూరల్ సీఐ ఉమేష్ , కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు, తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్, ఏఎస్సై పోతురాజు, హెడ్ కానిస్టేబుల్ రామ కోటేశ్వరావు, కానిస్టేబుల్ రామకృష్ణ, మహిళా కానిస్టేబుల్ హమీమ్‌ల బృందంతో కలిసి, కేవలం 5 రోజుల్లోనే ఛేధించారు. వారికి ఎస్పీ అభినందనలు తెలిపి, ప్రశంసా పత్రాలు అందించారు.

## ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరణ



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఆదేశాల మేరకు, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారంపై జిల్లా పోలీసు విభాగం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ – పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఉన్నతాధికారులు నేరుగా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వారికి ప్రత్యక్షంగా స్పందించారు. ఫిర్యాదుల స్వభావాన్ని అర్థం చేసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే సంప్రదించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మిన్), రవి కుమార్ (L&O), ఎ.హనుమంతు (ఏఆర్), ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ , సీఐ బిలాలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందిస్తున్న డైనమిక్ సీఎం చంద్రబాబు

**– జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా**






**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించే విషయంలో అలుపెరగని డైనమిక్ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పరిషత్తులో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు పేదలకు మంచి పరిపాలన అందించ డంమే కాకుండా తాను ప్రకటించిన సూపర్ సిక్స్ సూపర్ గా అమ లు చేస్తున్నారన్నారు. ఇటువంటి నాయకుడు మరో 10 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటేనే ఒక చరిత్ర అని తెలిపారు. మంచి పరిపాలనతో రాష్ట్రానికి వన్నె తెచ్చారని చెప్పా రు. 75 సంవత్సరాలు దాటినప్పటికీ అలుపెరుగక నిత్యం ప్రజలతో ఉంటూ, ఎవరు అందించని పరిపాలన అందిస్తున్నారు. రాష్ట్రంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న వాటిని పరిష్కరిస్తూ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని చెప్పారు. తొలుతా కేకును చైర్పర్సన్ క్రిస్టినా కత్తెర సురేష్ కుమార్ దంప తులతో పాటు జిల్లా పరిషత్ ఉద్యోగులు కలసి కత్తిరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయ కుడు కూచిపూడి మోహన్ రావు, రూరల్ ఎంపీడీవో బండి శ్రీని వాసరావు, అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ ,ఓఎస్డి శివన్నారా యణ జిల్లా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు తాగునీరు ఇప్పించండి





**పెదకాకాని మేజర్ న్యూస్ :**

పెదకాకాని గ్రామ ప్రజలు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ స్పందించి తాగునీరు ఇప్పించాలని భార త కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు స్థానిక ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు Q R కోర్ట్ రేషన్ కార్డులు పంపిణీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్చే అర్హులకు అందించేందుకు హాజరైన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర కుమార్‌ని కలిసి పెదకాకాని లోని రక్షిత మంచినీటి స్టోరేజ్ ట్యాంకు కట్ట తెగుట గురించి మరియు పథకం అమలు అవుతున్న తీరుని తెలియజేయ డం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ కొల్లి రంగారెడ్డి లు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నాడు పెదకాకాని లో కురిసిన వర్షం వల్ల రక్షిత మంచినీటి పథకం వాటర్ స్టోరేజ్ ట్యాంకు కట్ట తెగి, పక్కనే ఉన్న మురుగు చెరువులోని నీరు వాటర్ స్టోరేజీ లో కలవటం వలన నీరు కలుషితమయ్యాయి అన్నారు ఈ నెల 13వ తేదీ నుండి రోజు మార్చి రోజు గ్రామ ప్రజలకు నీటిని విడుదల చేస్తూ ఉన్నారన్నారు. రెండు రోజులకు ఒక సారి వదిలే నీరు వదిలినప్పటికీ ప్రతి ఇంటి లోని పంపులో చుక్క వాటర్ కూడా రాకపోవ టం వలన పెదకాకానిలోని ప్రజలు ఇండ్ల ప్రక్కన ఉన్న బోర్లు వేయించుకున్న వారి ఇండ్ల కు వెళ్లి బ్రతిమిలాడుకొని నీరు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలియజేశారు. ఎందు కంటే ఊరులోని బావులన్ని వాడుకలో లేకపో వడం వలన పంచాయతీ వారు శుభ్రం చేసి బ్లీసింగు వేయకపోవడం వలన బావుల లోని నీరు కలుషితమై వాడుకకు పనికిరాకుండా పోయాయి అన్నారు, గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తూ ఉందని ప్రజలు రోగాల బారిన పడుచున్నారన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ చెరువు మర మ్మతులు చేపట్టుటకు ప్రణాళిక సిద్ధం చేశామని మురుగు చెరువు లోనికి మురుగునీరు రాకుండా ఉండేందుకు చిన్న కాలువను తవ్వించుటకు కూడా ప్రణాళికలు సిద్ధం చేశామని పాత పద్ధతిలో త్వరలో గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటిని అందించటం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళాసమైక్యకార్య దర్శి రెంటాల కుమారి జగన్నాథం విటల్ రెడ్డి సిహెచ్ విజయలక్ష్మి ఆర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు 50 ఏళ్ల ప్రజాజీవితం ఆదర్శం, నిజాయతీకి నిలువుటద్దం

**– అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబుకి పోటీ లేరు, రాలేరు**
**– రాష్ట్రంలో త్వరలోనే 10 లక్షలమందికి కొత్త పింఛన్లు**
**– వినుకొండ పింఛన్ల పంపిణీలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు**





**వినుకొండ మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు 50 ఏళ్ల సుదీర్ఘ ప్రజాజీవితం ఆదర్శమని, నీతినిజాయతీలకు నిలువుటద్దం, ఆయనకు సాటి లేరు, వేరెవరూ రాలేరని అన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు. తొలిసారి సీఎంగా బాధ్యతలు తీసుకుని 30 ఏళ్లు అవుతున్న సందర్భాన్ని తరచి చూస్తే సంపద సృష్టి, సం స్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా నిలిచారని కొనియాడారు. త్వర లోనే సుమారు 10 లక్షల మందికి సామాజిక పింఛన్లు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వినుకొండ ఒకటో వార్డు సిద్ధార్థ నగర్‌లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ము అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు 1995 సెప్టెంబర్ 1న మొదటి సారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిం చారని అప్పట్నుంచీ ప్రజా జీవితంలో అరుదైన ఆదర్శ సీఎంగా దేశంలోనే నిలిచారన్నారు . మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో సముచిత అవకాశాలు ఇచ్చారని, రాజకీయాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహిం చారన్నారు. దేశంలో డ్వాక్రా సంఘాలను ప్రారంభించిన తొలి సీఎం చంద్రబాబు అని మహిళలందరూ చాలా గర్వంగా చెబుతున్నారన్నారు. పింఛన్ల విషయానికొస్తే ఒకే సంతకంతో రూ.3 వేల పింఛను రూ. 4వేలు.. దివ్యాం గులకు పింఛన్ రెట్టింపు చేసిన ఏకైక సీఎం చంద్రబాబు అని, అలాంటి పాలనలో ఎవరు దేనికి భయడాల్సిన పరిస్థితి రాదన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో వైకాపా చేస్తున్న విష ప్రచారాల్ని నమ్మాల్సిన పని లేద న్నారు. 64లక్షల మందికి ఏటా రూ,34 వేల కోట్లతో అందిస్తున్న సామాజిక పింఛన్లు దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్ల మొత్తం లబ్దిదారుల్లో 1శాతం అర్హత లేని వారు ఉండడం గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలకు నిదర్శనమని, వాటినే సరిచేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనర్హులు గా తేలిన వారిపై కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందని, ఈలోపుగా వారే స్వచ్ఛందంగా వదులు కుంటే మంచదని సూచించారు. రైతులంతా స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన అమరావతిపై ఇప్పటికీ అమానుష అస త్య ప్రచారాలు వైకాపాకి నీచ వైఖరికి నిదర్శనమన్నారు. వీటి మధ్యనే సీఎం చంద్రబాబు పోలవరం, అమరావతిని పరుగులు పెట్టిస్తున్నారని త్వరలో ఆ ఫలితాలు చూస్తామ న్నారు. 90శాతం రాయితీపై అందిస్తున్న డ్రిప్ పరికరా లను రైతులంతా సద్వినియోగం చేసుకుని ఉద్యాన పం టల్లో కొత్త విప్లవం తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం నిర్వహి స్తున్న ప్రజా దర్బార్‌ను సద్వినియో గం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా చేయగలిగిన పనులు, పరిష్కరించ గలిగిన సమస్యలు అన్నీ అక్కడ చెప్పుకోవచ్చని పేర్కొ న్నారు. రేషన్ కార్డులు లేని వారు వాటి కోసం దరఖాస్తులు చేసుకోవాలని... అవి వచ్చిన వెంటనే అర్హత ఉన్న వారి నుంచి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రారాజ దుర్యోధన పాత్రలో...మెప్పించిన బెజగం..



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రారాజ దుర్యోధన పాత్రలో బెజగం రవి కుమార్ మెప్పించారు. గుంటూరులోని భారతీయ సాంస్కృతిక సంగీత కళావేదిక ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అమరావతి రోడ్ అన్నదాన సమాజం వేదిక పై రాష్ట్ర స్థాయి పౌరా ణిక చారిత్రక ఏకాపాత్రాభినయ పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో దాదాపు 80 మంది కళాకారులు తమ తమ పాత్రల ద్వారా తమ కళా నైపుణ్యములను ప్రదర్శించారు. పల్నాడు జిల్లా, సత్తెనపల్లికి చెందిన వర్ధమాన పౌరాణిక కళాకారుడు బెజగం రవి కుమార్ రారాజు దుర్యోధన పౌరాణిక పాత్ర ద్వారా ప్రేక్షకులను రంజింప చేసారు. రవి కుమార్ కు కార్యక్రమ నిర్వాహకులు మిరియాల ప్రసాద్, నిమ్మల శేషయ్య మహిళా పర్యవేక్షకులు శ్రీలత జ్ఞాపిక, ప్రశంసా పత్రములను ప్రధానం చేసారు. రవికుమార్ కు పలువురు అభి నందనలు తెలియజేశారు.

# అంతర్ జిల్లాల దోపిడి దొంగలు అరెస్ట్

**– రూ. 13 లక్షల విలువైన బంగారం స్వాధీనం**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధి అత్తోట గ్రామంలో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలిపై గత నెలలో మధ్యాహ్న సమయంలో దాడి చేసి, ఆమె ఒంటి పై ఉన్న సుమారు రూ. 13 లక్షల విలువైన 160 గ్రాముల బంగారం దోపిడీ చేసి నిందితులు పరారైనారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, కేవలం 5 రోజుల్లోనే దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితులను కొల్లిపర పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల ఆచూకీ తెలుసుకోవడంలో సీసీటీవీ కెమెరాలు కీలకంగా మారాయి. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో వృద్ధురాలిపై దాడి చేసి, బంగారం దోచుకెళ్లిన దోపిడీ దొంగల అరెస్ట్ వివరాలను ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తోట గ్రామంలో గత నెల 26న ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలు బొల్లిముంత బుల్లెమ్మ నిద్రిస్తుండగా, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేసి, ఆమె ఒంటి పై ఉన్న సుమారు 13 లక్షల బంగారు ఆభరణాలు దోచుకెళ్లారని ఆమె కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసినారు. తదుపరి కేసు తీవ్రతను బట్టి తెనాలి రూరల్ సీఐ ఉమేష్ కేసు దర్యాప్తు చేపట్టి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ఆ సీసీ టీవీ కెమెరాలలో రికార్డు అయిన ఫుటేజీలో ఒక బైకుపై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. పిడుగురాళ్ల టౌన్, పల్నాడు జిల్లా కు చెందిన కుంచపు దుర్గాప్రసాద్, గుంటూరు శివారు నల్లపాడులో నివాసం ఉంటున్న కొత్తపల్లి. ఎలీశా ఈ దురాగతానికి పాల్పడ్డారు. ఈ ఇద్దరు వ్యక్తుల కలిసి రాత్రిపూట కట్టేసి ఉన్న 1) గేదెలను, 2) గొర్రెలు / పొట్టేలు ను, 3) పార్క్ చేసి ఉన్న బైక్ లను, 4) ఇంటి తలుపులు పగులకొట్టి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగిలించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుని చెడు వ్యసనాలకు ఖర్చు పెడుతూ ఉంటారని విచారణలో తెలిసింది. వీరితో పాటు బంగారు ఆభరణాలు దాచిపెట్టడం, వాటిలో సగభాగం విక్రయించడంలో పాత్ర పోషించిన మొదటి నిందితుడు కుంచెపు. దుర్గా ప్రసాద్ భార్య మున్నంగి. ప్రియాంకను కూడా అరెస్ట్ చేయడం జరిగింది. చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే ఈ దొంగలపై 21 పైగా కేసులు నమోదైనాయి. అవి గుంటూరు జిల్లాలోని అరండల్ పేట, కొత్తపేట నగరం పాలెం పోలీస్ స్టేషన్లలో, పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, మాచర్ల, వెల్దుర్తి, మాచవరం, కారంపూడి, బెల్లంకొండ, అమరావతి, రాజుపాలెం, రెంటచింతల పోలీస్ స్టేషన్లలో అదే విధంగా భీమడోలు, తణుకు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును తెనాలి డి.ఎస్.పి జనార్ధన్ రావు పర్యవేక్షణలో తెనాలి రూరల్ సీఐ ఉమేష్ , కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు, తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్, ఏఎస్సై పోతురాజు, హెడ్ కానిస్టేబుల్ రామ కోటేశ్వరావు, కానిస్టేబుల్ రామకృష్ణ, మహిళా కానిస్టేబుల్ హమీమ్ ల బృందంతో కలిసి, కేవలం 05 రోజుల్లోనే ఛేధించారు. వారికి ఎస్పీ గ అభినందనలు తెలిపి, ప్రశంసా పత్రాలు అందించారు.

# ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరణ



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఆదేశాల మేరకు, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారంపై జిల్లా పోలీసు విభాగం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా ఫిర్యాదుల స్వీకరణ – పరిష్కార వేదిక” కార్యక్రమంలో ఉన్నతాధికారులు నేరుగా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వారికి ప్రత్యక్షంగా స్పందించారు. ఫిర్యాదుల స్వభావాన్ని అర్థం చేసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే సంప్రదించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు జి.వి. రమణమూర్తి (అడ్మిన్), శ రవి కుమార్(L&O), ఏ. హనుమంతు (ఏఆర్), ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ , సీఐ బిలాలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్రలో లేని విధంగా మంగళగిరి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు

**– మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** చరిత్రలో లేని విధంగా మంగళగిరి నియోజకవర్గానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి మండలం, చినకాకానికి చెందిన గడ్డిపాటి తులసీ హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో గత కొంత కాలంగా చికిత్స పొందుతున్నారు. పెద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. స్థానిక నాయకులు వారి ఆర్థిక పరిస్థితిని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి గడ్డిపాటి తులసీ వైద్య ఖర్చులు కోసం రూ. 15 లక్షలు మంజూరు చేయించారు. స్థానిక నాయకులు సోమవారం గడ్డిపాటి తులసీకి ఇంటికి వెళ్లి రూ. 15 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) మంజూరు పత్రాన్ని అందజేశారు. ఎల్‌వోసీ మంజూరుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఆస్పత్రి ఖర్చులు భారం కాకూడదని మంత్రి నారా లోకేష్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షల విలువైన చెక్కులు అందజేసి ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం సంరక్షణకు పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. నియోజకవర్గంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఎంతో మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదే పిచ్చిరెడ్డి, చినకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరిబాబు, బొర్రా కిరణ్ కుమార్, చాగర్లమూడి నరేంద్ర కుమార్, పలగాని వెంకట నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అందెల రవమిది ప్రేక్షకులను అలరిస్తుంది




**పెదకాకాని మేజర్ న్యూస్ :** సంప్రదాయ నృత్య కళలను బ్రతికించుకోవాలని వాటి గురించి ప్రపంచానికి చాటి చెప్పాలన్న ప్రయత్నంతో ప్రముఖ నృత్య కళాకారిణి అభినయశ్రీ ఇంద్రాణి దావులూరి ప్రధాన పాత్రలో స్వీయ దర్శకత్వంలో రూపొందించబడుతున్న చిత్రం అందెల రవమిది ఈ చిత్రం త్వరలో అమెజాన్ ప్రైమ్ వీడియోస్ లో విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమంలో భాగంగా వివిఐటి విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఈ కార్యక్రమంలో నటి ఇంద్రాణి దావులూరి, వివిఐటి విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాఎం వై మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నటి దర్శకురాలు ఇంద్రాణి మాట్లాడుతూ ఈ చిత్రం అన్ని వర్గాల వారిని అలరిస్తుందని ,సంప్రదాయ కళలను ఆదరించి వాటిని కాపాడుకోవాలని అన్నారు. ?

# రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం సమావేశం




**తెనాలి, మేజర్ న్యూస్ :**

రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం గవర్నర్ డాక్టర్ సోమవరపు వెంకటరాం ప్రసాద్ అధికారిక పర్యటన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులోని ఓ ప్రయివేటు హోటల్‌లో రోటరీ చేయవలసిన తదుపరి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ లో 12 మంది సభ్యులు నూతనంగా చేరారు. వారికి అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ ప్రమాణం చేయించి రోటరీ పిన్నులు అందించారు. పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్ షేక్ సబీనాకు అవసరమైన దుస్తులు బహుకరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ కోశాధికారి వెంపటి హరిప్రసాద్ డిస్టిక్ క్యాబినెట్ గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ,చేతన్ రాజ్ కొఠారి, డాక్టర్ ధూళిపాళ్ల రవీంద్రనాథ్, చార్టర్ మెంబర్స్ కుదరవల్లి రామ్మోహన్ రావు, యశ్వంత్, మెంబర్షిప్ చైర్ మల్లాది అర్జున, బత్తుల వెంకటేశ్వరరావు, బోర్డు సభ్యులు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడపా వారి వీధిలో చవితి వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం ఆర్ అగ్రహారం అడపా వారి వీధిలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం భక్తులు మట్టితో శివలింగాన్ని రూపొందించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అభిషేకాలు జరిపారు. శివలింగంతో ఏర్పాటు చేసిన రంగవల్లి భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ప్రతిరోజు ఒక దేవత మూర్తి ప్రతిమతో రంగవల్లులు ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఉదయం, సాయంత్రం తీర్థప్రసాదాలు భజన కార్యక్రమాలను భక్తి భావంతో కొనసాగిస్తున్నారు. ఈనెల 4వతేదీ న అన్న దానం అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తులు తెలిపారు.

# రూ.3.05 లక్షలు పలికిన వినాయకుని లడ్డు

**– పాట పాడిన బిల్డర్ చెన్నంశెట్టి శివ**



**గుంటూరు :** గుంటూరు గోరంట్లలోని ఏ. బి. సి. వాటర్ వ్యూ గేటేట్ అపార్ట్మెంట్ లో ఘనం గా గణపతి ఉత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం ఏ.బి.సి. అపార్ట్‌మెంట్ నిర్మించిన సాయిసిరి అధినేత, ప్రముఖ బిల్డర్ చెన్నంశెట్టి శివ రూ. 3.05 లక్షలకు వినాయకుని లడ్డు వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం లడ్డుని తలపై పెట్టుకొని ఊరేగింపుగా మేళతాళాలతో, కనకతప్పెట్లుతో ఇంటి దగ్గర వెళ్లారు. ఈ సందర్భంగా శివను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఏ.బి.సి. సెక్రెటరీ ఇమ్మడి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా కొనసాగించారు.

# ఏఆర్‌టి/సరోగసీ కేంద్రాలు తనిఖీలు

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**



పల్నాడు జిల్లా ఆయా స్పెషలిస్ట్ లతో ఇంటర్ప్రిటేషన్స్ జరుపుట ద్వారా అక్కడ వారు ఏ విధంగా ఆయా క్లినిక్స్‌ను ఏ విధంగా నిర్వహిస్తున్నారో అంచనా వేసి ఏ ఆర్ టి /సూరరోగసీ యాక్ట్ 2021మరియు రూల్స్ 2022 ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు ఇప్పటి వరకు నిర్వహించిన తనిఖీలలో ఎటువంటి లోపాలు యాక్ట్స్ వ్యతిరేకంగా లేవు అని ఏ ఆర్ టి /సూరరోగసీ చట్టం నియమ, నిబంధదానాల ప్రకారం ఏ ఆర్ టి /సురోగసీ కేంద్రాలు పనిచేస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి తెలిపారు.

ఆయా కేంద్రాలనుండి ప్రతి నెల, నెలవారీ నీవేడికాలను తె ప్పించు కొని వాటి ని విశ్లేశించి తగిన సూచనలను, సలహాలునూరు ఇస్తున్నామని ఆ విధముగా నడుచుకోని సెంటర్ ల పై కఠిన చర్యల్యూ తీసుకుంటామని జిల్లాలోని 3 ఏ ఆర్ టి /సురోగసీ సెంటర్ల వారికీ నోటీసుల ద్వారా తెలియ చేసామని డి యమ్ హెచ్ వో తెలిపారు.

# గణనాథుని నిమజ్జనా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

మండలం కంటెపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన గణనాధుని నిమజ్జన కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ఆయన టాక్టర్ నడిపి ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.





# సైడ్ కాలువలు ఏర్పాటు చేయండి



**రెంటచింతల మేజర్ న్యూస్ :**

మాచర్ల సిసి రోడ్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా సైడ్ కాలువలు ఏర్పాటు చేయడం చేయడం లేదని పట్టణంలోని 3వ వార్డు వాసులు సోమవారం కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అ వార్డువాసులు షేక్ అమీనావలి, షరీఫ్ మౌలాలి, షరీఫ్, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు సైడ్ డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయడం లేదన్నారు. దీంతో మురుగు నీరు అంతా రోడ్లపై కి వస్తుందన్నారు. ఇక వర్షాకాలంలో వర్షం నీటికి తోడు మురుగునీరు ఇండ్ల మధ్య నిలబడటంతో దోమల ఉధృతి పెరిగింద న్నారు. యేటా ప్రజలంతా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులకు గురికావాల్సి వస్తుందన్నారు. విషయాన్ని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం కనబడటం లేదన్నారు. ఇప్పటికైనా సీసీ సిసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం కమిషనర్ వేణుబాబుకు వినతి పత్రం అందజేశారు. షేక్ జానీ, మస్తాన్, సుభాని, భాష, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి సమస్యలు రాకుండా చూసుకోవాలి

**– ఎమ్మెల్యే నరేంద్ర కుమార్**



**పెదకాకాని మేజర్ న్యూస్ :** గ్రామాల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ అన్నారు సోమవారం పెదకాకాని మండల తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉండి వారి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తులు పరిశీలించాలన్నారు భూ సర్వే కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు అదేవిధంగా కొత్త రేషన్ కార్డుల పాస్ బుక్కులు 22ఏ లిస్టు నుండి తొలగింపుల కొరకు పెట్టుకున్న ప్రతి దరఖాస్తులు పరిశీలించాలన్నారు సమావేశంలో తహసిల్దార్ కృష్ణ కాంత్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనీఖీ




**తెనాలి, మేజర్ న్యూస్ :**

రైతులకు ఎరువులు అందించడంలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు జిల్లా విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ అధికారితో కలిసి తెనాలి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా వ్యవసాయ మార్కెట్ యార్డులోని జి డిసిఎంఎస్ కేంద్రం సందర్శించి ఎరువుల సరఫరా తీరుతెన్నెలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడడమే కాకుండా ఎరువులు కొన్న కొందరు రైతులకు ఫోన్ చేసి ఆరా తీశారు. ఇందులో భాగంగా మణికంఠ ఎంటర్ప్రైజెస్, అవుతు కులందరెడ్డి షాపులను తనిఖీ చేసి హెూల్ సెల్ గోడౌన్లను, స్టాకులను రికార్డులను పరిశీలించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు కె చంద్రశేఖర్, పి శివాజీ, విజిలెన్స్ వ్యవసాయ అధికారి సి హెచ్ ఆదినారాయణ, స్థానిక మండల వ్యవసాయ అధికారి కె సుధీర్ బాబు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ను సోమవారం ఐటీసీ వావ్ టీం నిర్వహించారు. స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్ ) ప్రోగ్రాం ని నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ అలవర్చాలని సూచించారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంటర్ స్కూల్ రీ సైక్లింగ్ ఛాంపియన్షిప్ నిర్వహించి రాష్ట్ర, జాతీయ పర్యావరణ ప్రచారాల్లో విద్యార్థులను భాగస్వామ్యులను చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్. ఆనంద్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ విజయ సారథి పాల్గొని, గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్, ప్లానెట్ సేవియర్ బ్యాడ్జిలను బహుకరించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఐటీసీ వావ్ టీమ్. ఎన్విరావ్ ఎగ్జిక్యూటివ్స్ రియాజ్, హాజరీ షఫీ, వై. అశోక్, పి. కృష్ణ సౌజన్య, ఓ.రాజయ్య, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన స్కూలు ప్రిన్సిపాల్ లహరికి, స్కూల్ యాజమాన్యానికి ఐటిసి వావ్ టీం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వ భరోసా

**– ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్**

**పెదకాకాని మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే కార్పొరేట్ వైద్యాన్ని పొందలేని నిరుపేదల కోసం వారి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక భరోసా కల్పిస్తుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రమైన పెదకాకానిలో అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని పదిమంది బాధితులకు వారి వైద్యం వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ



ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వైకాపా తన ఉనికిని కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తుందని అన్నారు సంక్షేమ పథకాలపై బొమ్మలు వేసుకునే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూడడమే తమ బాధ్యతని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు.

గత ప్రభుత్వం నిబంధనలు పెట్టి పేదలకు సంక్షేమ పథకాలు దూరం చేసినట్లు విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే ప్రతిపక్షం పని. కానీ దానికి విభిన్నంగా ప్రజలను తప్పుదారి పట్టించి, కుళ్ళు రాజకీయాలు చేయటమే ప్రతిపక్షం పనిగా పెట్టుకున్నట్లు ఆరోపించారు. గతంలో వైకాపా ప్రభుత్వం భర్త చనిపోయిన వెంటనే భార్యకు పింఛను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వెంటనే పింఛన్లు ఇస్తుందని చెప్పారు. ప్రజల సంక్షేమానికి తమ ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం – జనసేన – బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొనినారు.

# తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ పూర్తయినట్లు, ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పి ఏ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య అన్నారు. సోమవారం మధ్యాహ్నం తెళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వీర రాఘవయ్య మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి, స్వావలంబనకు ఈ కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ రమేష్ బాబు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బహుముఖ కార్యక్రమాల రూపకల్పన జరుగుతుందని మహిళలకు కుట్టు శిక్షణ, విద్యార్థులకు, నిరుద్యోగులకు కోచింగ్ వంటి అనేక కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్న నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి మరియు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మూడు దశాబ్దాలుగా పెదనందిపాడులో విద్యావ్యాప్తికి విశేష కృషి చేస్తున్న, కృత్రిమ మేధ ఇతర అంశాలపై చేసిన కృషికి గుర్తింపుగా విశిష్ట విద్యావేత్త అవార్డు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవ గారికి విజ్ఞాన కేంద్రం తరఫున అభినందన, సన్మానం కార్యక్రమం నిర్వహించారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు ఈనెల 15వ తారీకు వరకు జూటు బ్యాగులు,



చేతి సంచులు ఉచిత శిక్షణను విజ్ఞాన కేంద్రంలో అందిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, జంపని రామారావు, విజ్ఞాన కేంద్రం సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, మర్రి లక్ష్మి, పి భువనేశ్వరి, పోపూరి సుధీర్, కుట్టు శిక్షణ టీచర్ కొర్రపాటి లక్ష్మి, షేక్ ముబీనా, మచ్చ లక్ష్మి ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ కి ఘన సన్మానం

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** మీరు భావితరాలకు ఆదర్శం – మీ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకం అనే సంకల్పంతో పల్నాడు జిల్లా పోలీస్ శాఖలో దీర్ఘకాలం పాటు సేవలందించి ది. 31.08. 2025వ తేదీన ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ2460 ఏవీఎస్ రవి కుమార్‌ని ఘనంగా సత్కరించడం జరిగింది జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్ నందు ఈ సన్మాన కార్యక్రమం జరగగా, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, సేవల పట్ల గౌరవాన్ని తెలిపి, ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ సేవలను ప్రశంసించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో ఉన్న



నక్సలిజం, రవాణా సౌకర్యాల కొరత, ఇతర సవాళ్ల మధ్య ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని తెలిపారు ఈ సేవల వెనుక కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం ఎంతో ఉంది అని అభినందించారు మీరు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. దేవుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, మీ కుటుంబ సభ్యులతో శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాను అని ఎస్పీ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి మాణిక్యాల రావు పోలీసు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 65 ఫిర్యాదులు అందాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు నరసరావుపేట కు చెందిన తాడువాయి వెంకటేశ్వర రావు వృత్తి రీత్యా వీసా కన్సల్టెంట్ గా పని చేస్తున్నట్లు, తన సహెూదరుడు అయిన తాడువాయి అశోక్ బాబు అమెరికాలో జీవిస్తున్నట్లు, వారిరువులకు కామన్ స్నేహితుడు అయిన పెరుమాళ్ళు సాయి జస్వంత్ 4 సంవత్సరాలు గా స్నేహము ఉన్నట్లు, అయితే 2024 జనవరి నెలలో ఫిర్యాదు తమ్ముడు అయిన తాడువాయి అశోక్ బాబు ద్వారా సాయి జస్వంత్ కు తన అవసరాల నిమిత్తం విజయవాడ నందు కొనుగోలు చేసిన ప్లాటుకు డబ్బులు చెల్లించడం కొరకు 52,00,000/– రూపాయలు సాయిజస్వంత్ కుటుంబ సభ్యులకు, అతని స్నేహితుల అకౌంట్ లకు ట్రాన్స్ఫర్ చేసినట్లు, ఎన్నిసార్లు డబ్బుల ప్రస్తావన తీసుకువచ్చిన కూడా ప్రతిసారి ఇస్తాను ఇస్తాను అంటూ కాలయాపన చేసినట్లు, తనేకాక తన స్నేహితుడైన తక్కెళ్లపాటి అఖిలేష్‌ను 2023 సెప్టెంబర్ నెల యందు సాయి జస్వంత్ ఫిర్యాది ఇంటికి తీసుకుని వచ్చి అందరము కలిసి మార్బుల్ వ్యాపారం చేద్దామని సంప్రదించి ఫిర్యాది కు 50 పైసలు వాటా ఇస్తామని నమ్మబలికి ఫిర్యాది




సహెూదరుడు అయిన తాడువాయి అశోక్ బాబు ద్వారా తక్కెలపాటి అఖిలేష్ చెప్పిన అకౌంట్ల కు 51,41,000/– రూపాయలు బదిలీ చేసినట్లు, అయితే ఇప్పటి వరకు ఎటువంటి వ్యాపారం మొదలు పెట్టకుండా ఫిర్యాది నీ మోసపూరిత మాటలతో నమ్మిస్తూ వచ్చినట్లు, కావున ఫిర్యాదిని నమ్మించి మోసం చేసిన తక్కెళ్లపాటి అఖిలేష్, సాయి జస్వంత్ లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనవలసినదిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది గాను న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు పి జి ఆర్ ఎస్ నందు ఎస్పీ తో పాటు క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వద్దు పంచాయతీ ముద్దు

**– నినాదాలు చేసిన భీమవరం గ్రామస్తులు**






**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ వద్దు పంచాయతీ ముద్దు అనే నినాదంతో సోమవారం సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామపంచాయతీకి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సత్తెనపల్లి మున్సిపాలిటీలో భీమవరం గ్రామపంచాయతీ విలీనం చేస్తున్నట్లు వచ్చిన వార్తలను వారు ఖండిస్తూ తమకు న్యాయం చేయాలంటూ... ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహిస్తూ... ర్యాలీ చేసి సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, స్థానికులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్. ఆనంద్ బాబుకు, ఆర్డీఓ రమణ కాంత్ రెడ్డికి, నరసరావుపేట కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేశారు. వెంటనే తమ గ్రామ పంచాయతీని సత్తెనపల్లి మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొల్లు రామ మల్లేశ్వరరావు, దేశం నాయకులు, భీమవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు యువత నాయకులు ఆరిఫ్, షరీఫ్ జన్మదిన వేడుకలు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం ఆధ్వర్యంలో సోమవారం పాత బస్టాండ్ సెంటర్ గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయం వద్ద టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, తెలుగు యువత నాయకులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను షరీఫ్, ఆరిఫ్ కట్ చేశారు. టీడీపీ నాయకులు షరీఫ్, ఆరిఫ్ లను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడారు. టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షునిగా షరీఫ్, తెలుగు యువత నాయకుడిగా ఆరిఫ్ పట్టణంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ విజయానికి అహర్నిశలు పనిచేశారన్నారు. షరీఫ్, ఆరిఫ్ బ్రదర్స్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో మంచి అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెలగపాటి విలియం, పోలుమట్ల ప్రేమ్ కుమార్, షేక్ మహబూబ్ సుభాని, జంజన వెంకట సుబ్బారావు, జమ్ముల శ్రీనివాసరావు, ఎండీ నజీర్ అండ్ జావీద్ బ్రదర్స్, బుల్లా కోటి, మందేపూడి వీరయ్య, కట్టెపోగు ఉదయ భాస్కర్, ఖాశింబీ, నసీనా తదితరులు పాల్గొన్నారు.

**పోతినేని, టిడిపి కార్యాలయాలలో...**

కాగా టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కార్యాలయంలో తెలుగు యువత నాయకులు కట్టిపోగు రాజీవ్ ఏర్పాటు చేసిన కేక్ ను పోతినేని సమక్షంలో షరీఫ్, ఆరిఫ్ కట్ చేశారు. టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ లో టీడీపీ నాయకులు గోసాల రాఘవ ఏర్పాటు చేసిన కేక్ ను పార్టీ నాయకులు మధ్య వారు కట్ చేశారు.



# లింగంగుంట్ల అగ్రహారం భూముల రిజిస్ట్రేషన్ కు సహకరించండి

**– మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కోరిన నరసరావుపేట ఎమ్మెల్యే**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:**



పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సోమవారం చిలకలూరిపేటలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట మండలంలోని లింగం గుంట్ల అగ్రహారం భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మంత్రిని కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరి యు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో చర్చించి, లింగంగుంట్ల అగ్రహారం భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.


# ఆర్టీసీ బస్సుల్లో పెరిగిన ప్రయాణికుల రద్దీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** అదనపు బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో బాలింతలు, చంటి పిల్లల తల్లులు, వృద్ధ మహిళలు తీవ్ర ఇక్కట్లు వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాం డ్ సోమవారం ప్రయాణికులతో కిట కిట లాడింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ప్రయాణికులకు బస్సుల్లో సీట్లు ఉండడం లేదు, బస్సు డీపోలోకి రావడంతో సీట్ల కోసం ప్రయాణికుల మధ్య తోపులాటలు జరగుతున్నాయి... వారిని అదుపు చేయ డం ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బందికి కష్టతరంగా మారింది. ప్రయాణికుల రద్దీ తో బాలింతలు, చంటి పిల్లల తల్లులు, వృద్ధ మహిళలు బస్సుల్లో సీట్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులు డీపో లోకి వచ్చిన పుడు... మహిళలు ఆ బస్సు లు ఎక్కుతుంటే... ఇవి ఉచిత బస్సులు కాదు అంటూ సిబ్బంది కేకలు వేస్తూ మహిళలకు తెలుపుతున్నారు. ఉచిత ప్రయాణం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు, కానీ దానికి సరిపడా బస్సులు ఏర్పాటు చేయకుండా ప్రజలను ఈ విధంగా ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సబభు అని ప్రయాణికులు, మహిళలు విమర్శిస్తు న్నారు... ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విఘ్నేశ్వరుని పూజ నిమర్జన కార్యక్రమాల్లో పాల్గొన్న డా. గజ్జల





**సత్తెనపల్లి :** నకరికల్లు మండలం పెనుగుంట గ్రామంలో ఏర్పాటుచేసిన పలు మండపాలలోని విఘ్నేశ్వరుని పూజా, నిమజ్జన కార్యక్రమాల్లో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, కోనంకి ఆదినారాయణ, తెలగొర్ల వెంకట్రావు పానం గంగరాజు గారు, దోగా కొండలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడమే మేలు

**– పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె. అమల కుమారి**



**నరసరావుపే మేజర్ న్యూస్ :**

స్థానిక బృందావనం మీటింగ్ హాల్లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన అంశాలు రసాయన ఎరువుల సమస్య నుంచి విముక్తి బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం వంటి కషాయాలు ఎన్‌పీఎం షాపుల్లో అందుబాటులో ఉంటాయి అంతర పంటల విధానం లాభదాయకం ప్రధాన పంటలతో పాటు అంతర పంటలు వేసి ఆదాయం పెంచుకోవచ్చు మోడల్ ప్లాట్లు – ప్రతి సిబ్బంది తమ పొలంలో ఏటీఎం, ఏ–గ్రేడ్ మోడల్స్ సాగు చేసి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు 365 రోజులు పంటలతో పొలం ప్రతి సిబ్బంది కనీసం 5 మంది రైతులను 365 రోజులు పంటలతో ఉంచేలా మార్గదర్శనం చేయాలి.

# యర్రబాలెంలో గణేశుని అన్నదానం

**మంగళగిరి,మేజర్ న్యూస్ :**





వినాయక చవితి పండుగ సందర్భంగా మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం వేప చెట్టు సెంటర్ లో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల గణపతి విగ్రహం వద్ద స్వామి వారి ఉత్సవాలలో భాగంగా ఐదో రోజైన ఆదివారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు. అన్నదానంకు మూడు క్వింటాల బియ్యం అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు యూత్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, టీడీపీ నాయకులు చావలి ఉల్లయ్య, దానబోయిన శంకర్, ఆలా వెంకటనారాయణ, కాజ గోపి, గ్రామ పెద్దలు దానబోయిన నాగయ్య, గొల్లపూడి సుబ్బారావు, ఆలా కృష్ణ, రుద్రు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ లో అన్నదానం

**మంగళగిరి,మేజర్ న్యూస్ :**

నగరంలోని ఇందిరానగర్ మున్సిపల్ పాఠశాల వద్ద వినాయక చవితి పండుగ సందర్భంగా ఆరుద్ర సుబ్బారావు, కోగంటి బాబి, మాదల వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల గణపతి విగ్రహ వద్ద జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు తుళ్ళిమిల్లి రామకృష్ణ, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు మంచికలపూడి వైష్ణవి, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేసంనేని అనిత హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అన్నం నాగబాబు, జొన్నాదుల రామాంజనేయులు, గోసాల రాఘవ, విగ్రహ దాత పాములపాటి శివారెడ్డి, భక్తబృందం ప్రతినిధులు ఆరుద్ర శివాజీ, పాలకాయల అర్జునరావు, బాలకోటయ్య, పోతురాజు వెంకటేశ్వరరావు, ఆరుద్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మికి సత్కారం

**మంగళగిరి,మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఆరుద్ర భూలక్ష్మిని మంగళగిరి పట్టణంలోని ఎంఎస్ఎస్ భవన్ లో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ %-% "స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆరుద్ర భూలక్ష్మి కీలకపాత్ర పోషిస్తారని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. మహిళలు ఉన్నత పదవుల్లో రాణించడం సమాజానికి గర్వకారణం" అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాదల రమేష్ బాబు, భావన శ్రీనివాసరావు, బొర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్
# చొరవతో ప్రజల సౌకర్యార్థం ఈ - టాయిలెట్స్ ఏర్పాటు

**– నగర కమిషనర్ అలీంబాషా**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి –తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో గౌతమ్ బుద్ధ రోడ్డు వెంబడి కాళికామాత ఆలయం వద్ద ప్రజల సౌకర్యార్థం ఈ –టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్ అలీం బాషా అన్నారు. సెల్కాన్ సీఎస్సార్ నిధులతో ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ లూకేఫ్ ఏర్పాటు చేసిన ఈ –టాయిలెట్స్ ను ఆదివారం ఆయన టీడీపీ నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీంబాషా మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్టంలో నే మొట్ట మొదటి ఈ –టాయిలెట్స్‌ను సెల్కాన్ సీఎస్సార్ నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పురుషులు, మహిళలతో పాటు దివ్యాంగులు సైతం ఈ –టాయిలెట్ లను వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నా



రు. ఈ –టాయిలెట్ లు హైదరాబాద్, ఢిల్లీ వంటి పెద్ద పెద్ద నగరాల్లో ఇప్పటికే ఉన్నాయని,మంత్రి లోకేష్ చొరవతో మంగళగిరిలో తొలిసారిగా ఈ –టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆర్టీసీ బస్టాండ్, పెట్రోల్ బంక్, నులకపేట అన్న క్యాంటీన్ వద్ద ఈ –టాయిలెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇక ఈ –టాయిలెట్ ఎదుట కాఫీ షాప్ తో పాటు క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్, మొక్కజొన్నతో తయారు చేసిన డిస్పోజ బుల్ గ్లాస్ క్యారీ బ్యాగ్ లను విక్రయించేందుకు సైతం పర్మినెంట్ గా స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి,ఏపీ స్వచ్ఛాంధ్ర మిషన్ కార్పోరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి,రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుత్తికొండ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాల, విజ్ఞాన్ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ మధ్య అవగాహన ఒప్పందం


**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల మరియు విజ్ఞాన్ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ (వి టి.బి.ఐ) మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థుల్లో స్టార్టప్ ఆవిష్కరణలు ఎంట్రప్రెన్యూర్షిప్ నైపుణ్యాలు పరిశోధన–వికాస అవకాశాలు విస్తరించనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ ఎంఓయూ ఒప్పందలో విజ్ఞాన్(టి బి ఐ) సి ఈ ఓ ఎస్ సందీప్ , ఇంక్యుబేషన్ మేనేజర్ అబ్దుల్ రియాజ్ పాల్గొన్నారు అని తెలిపారు ఈ సందర్భంగా విజ్ఞాన్ సిబిఐ సి ఈ ఓ ఎస్ సందీప్ మాట్లాడుతూ మా లక్ష్యం విద్యార్థుల ఆలోచనలను వ్యాపార రంగంలో అమలు చేయగల ప్రాజెక్టులుగా మలచడం. ఈశ్వర్ కళాశాల విద్యార్థులు ఆవిష్కరణా దృక్పథం కలిగిన వారని గమనించాం. వారికి మా సాంకేతిక, వ్యాపార మార్గదర్శకత్వం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించేందుకు సహకరిస్తాం అని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతు ప్రస్తుతం యువతలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు కొత్త ఆలోచనలను వ్యాపార రంగంలోకి తీసుకువచ్చే దృక్పథం అవసరం. విజ్ఞాన్ టీ బి ఐ తో ఈ ఒప్పందం విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం, పరిశ్రమల పరిచయం, వ్యాపార అవకాశాలకు మార్గదర్శనం చేస్తుంది అన్నారు మ్యానేజింగ్ డైరెక్టర్ డా. షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలను స్టార్టప్‌లుగా మార్చుకోవడంలో ప్రాజెక్టులను అభివృద్ధి చేసుకోవడంలో విజ్ఞాన్ టీ బి ఐ



సహాయం అందిస్తుంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు సెక్రటరీ & కరెస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం విద్యార్థుల్లో పరిశోధన తత్వాన్ని పెంపొందించడమే కాకుండా జాతీయ స్థాయిలో పోటీ చేయగల సామర్థ్యాన్ని ఇస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విజ్ఞాన్ టి బి ఐ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నదానం మహాపుణ్యకార్యం

**– నాగలక్ష్మి నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
పేదలకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం హహాపుణ్యకార్యమని నాగలక్ష్మి నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. గుంటూరు నగరంలోని నాగలక్ష్మి నగర్ గణపతి ఉత్సవ కమిటీ వారి 13 వ గణపతి మహోత్సవములు ఘనంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ అన్నదానం కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి యొక్కతీర్థ ప్రసాదాలను స్వీకరించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నిదానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పదని అన్నారు. వినాయక చవితి వేడుకలు ఆకాశమే హద్దుగా జరగటం, 2 వేల మందికి అన్నదానం చేయటం , ఇందుకు కుల, మత , వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయటం మంచి శుభపరిణామన్నారు. ఈ ఆధునిక కాలంలో భగవన్నామస్మరణ ఎంతో మనశ్శాంతి నందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో కుల, మత రహిత సమాజం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. నాగలక్ష్మి నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం లడ్డువేలం పాటతో పాటు అంగరంగ వైభవంగా గణపతి నిమజ్జనం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# బొప్పూడికి పుట్టినరోజు శుభాకాంక్షలు

**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని పేరూరుపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బొప్పూడి శ్రీనివాసరావుకు పలువురు నాయకులు గ్రామ పార్టీ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో తీరికంగా వ్యవహరించడంతోపాటు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ సమస్య ఉన్న పరిష్కార దిశగా అడుగులు వేస్తూ సేవలందిస్తున్న బొప్పూడి శ్రీనివాసరావును గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. మిత్ర బృందం ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.







జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

| | |
|---|---|
| వినుకొండ | : శావల్యాపురం, నూజెండ్ల |
| నరసరావుపేట | : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ |
| పెదకూరపాడు | : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి |
| సత్తెనపల్లి | : నకరికల్లు |
| తెనాలి | : తెనాలి రూరల్, కొల్లిపర |
| ప్రత్తిపాడు | : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు |
| మంగళగిరి | : తాడేపల్లి, మంగళగిరి |